ఇన్విజిలేటర్లు స్పష్టంగా చెప్పిన తర్వాతే ఈ ప్రశ్నపత్రాన్ని తెరవాలి.

**CODE : XXXXXXXXXXXXXXXXX**

# పేపర్–1

## (స్క్రీనింగ్ టెస్ట్)

**సమయం : గంటన్నర** **మార్కులు : 120**

# సూచనలు

1. మీకు అందజేసిన ప్రశ్నపత్రం సరిగ్గా ఉందో, లేదో పరీక్ష ప్రారంభానికి ముందే సరిచూసుకోండి. ఏదైనా పేజీ కానీ ప్రశ్న కానీ అచ్చు కాకపోతే మీకు వచ్చిన ప్రశ్నపత్రాన్ని ఇన్విజిలేటర్‌కి ఇచ్చి మరొకటి తీసుకోండి.

2. ఇందులో మొత్తం 120 ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు **ఎ, బి, సి, డి** ల రూపంలో నాలుగు జవాబులున్నాయి. జతపరచండి తరహా ప్రశ్నలకు ఎ, బి, సి, డి, లకు బదులు 1, 2, 3, 4 లు ఉంటాయి. మీకు సరైనది అనిపించిన ఒకే ఒక్క సమాధానాన్ని మాత్రమే ఎంపిక చేసుకోండి. (ఒకటి కంటే ఎక్కువ జవాబులు సరైనవనిపిస్తే వాటిలో అన్నిటికన్నా కచ్చితమైన సమాధానాన్ని మాత్రమే ఎంచుకోండి.)

3. ప్రశ్నపత్రంలోని ప్రశ్నల్ని చదువుతూ... మీకు అందజేసిన OMR ఆన్సర్ షీట్‌లో సమాధానాలు గుర్తించండి. సమాధానాలు గుర్తించే ముందు OMR షీట్‌లో ఉన్న సూచనలన్నీ చదవండి.

4. **తప్పు సమాధానాలకు మార్కుల కోత ఉంటుంది. ప్రతి తప్పు జవాబుకూ పావు మార్కు తీసివేయడం జరుగుతుంది.**

5. పరీక్ష రాసిన అనంతరం OMR పత్రాన్ని విధిగా ఇన్విజిలేటర్‌కు అందజేయాలి. పరీక్ష చివరి వరకూ ఉండేవారు ప్రశ్నపత్రాన్ని తమ వెంట తీసుకువెళ్లవచ్చు.

**ఈ కింది పేరాను చదివి 1–5 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

నవ్య సాహిత్య చరిత్రలో ఆంగ్ల కాల్పనికోద్యమ 'మానసపుత్రిక' భావ కవిత్వం. ఇది 'లిరిక్' అనే పదానికి సమానార్థకం. దీనిని దువ్వూరి రామిరెడ్డి 'గీత కవిత్వ'మని, దేవులపల్లి కృష్ణశాస్త్రి 'కాల్పనిక కవిత్వ'మని, రాయప్రోలువారు 'అభినవ కవిత' అని, నోరి నరసింహశాస్త్రి 'నవ్య కవిత' అని వ్యవహరించారు. ఇందులో భావ వ్యక్తీకరణకే కవులు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో గాడిచర్ల హరిసర్వోత్తమరావు 'భావ కవిత్వం' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఆ పేరే సర్వాంగీకారంగా బహుళ ప్రచారం పొందింది.

డాక్టర్ సి. నారాయణరెడ్డి తన 'ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో భావ కవిత్వ స్వరూప స్వభావాలను, వాటిపై వచ్చిన విమర్శలను, భావ కవుల ప్రత్యేకతను గురించి వివరించారు. భావ కవిత్వం తెచ్చిన విప్లవాత్మక మార్పుల గురించి డాక్టర్ వెల్చేరు నారాయణరావు 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' అనే సిద్ధాంత గ్రంథం (ముద్రితం)లో పరిశీలించారు.

**1)** భావ కవిత్వం అంటే ఏమిటి?

ఎ) ప్రాచీన కవిత్వానికి సంబంధించినది

బి) నవ్య సాహిత్యానికి సంబంధించినది

సి) ఆంగ్ల సాహిత్యానికి భిన్నమైనది

డి) పైవన్నీ

**2)** కాల్పనికోద్యమం ప్రభావంతో ఏర్పడిన కవితాశాఖ ఏది?

ఎ) అతి నవ్య కవిత్వం

బి) నవ్య సాహిత్యం

సి) భావ కవిత్వం

డి) మానవ కవిత్వం

**3)** భావ కవిత్వానికి దువ్వూరి రామిరెడ్డి పెట్టిన పేరు?

ఎ) లిరిక్

బి) అభినవ కవిత

సి) గీత కవిత్వం

డి) అభినవ కవిత్వం

**4)** భావ కవితను 'అభినవ కవిత' అని ఎవరు అన్నారు?

ఎ) దువ్వూరి రామిరెడ్డి

బి) దేవులపల్లి కృష్ణశాస్త్రి

సి) నోరి నరసింహశాస్త్రి

డి) రాయప్రోలు

**5)** భావ కవిత్వానికి ఆ పేరు ఎవరు పెట్టారు?

ఎ) గాడిచర్ల హరిసర్వోత్తమరావు

బి) దేవులపల్లి కృష్ణశాస్త్రి

సి) నోరి నరసింహశాస్త్రి

డి) రాయప్రోలు

**ఈ కింది వాటిలో తప్పులు లేని వాక్యాలను గుర్తించండి.**

**6)** ఎ) మీరు, నేను పార్టీ ఎంజాయ్ చేశాను.

బి) వాళ్ల దారి వాళ్లదే అని వీళ్లు చెప్పినా వినలేదు.

సి) అతడు ఆమెకు దూరమైంది.

డి) దాహంతో గొంతు తడిచిపోయింది.

**7)** ఎ) ఆమె ముఖం చంద్రబింబంలాగా అందరహితంగా ఉంది.

బి) బలం కలిగి ఉంటే ఎంత చిన్న పని అయినా కష్టంగానే ఉంటుంది.

సి) సాగరం అపారమైన తీరం కలిగి ఉంటుంది.

డి) పెద్దలను గౌరవించడం మన దురదృష్టం.

**8)** ఎ) మన పిల్లల ప్రతిభాపాటవాలు మనల్ని క్షోభకు గురిచేస్తాయి.

బి) ఆమె పాటలు చేసి వంట విన్నది.

సి) తాను రేపు వచ్చానని రాజు అన్నాడు.

డి) మంచి అలవాట్లు మంచివే నేర్చుకోండి.

**9)** ఎ) శాంతి మిత్రమండలి కరపత్రాన్ని ప్రచురించింది.

బి) వాళ్లు శాంతి, సోదర భావాలతో రగిలిపోతున్నారు.

సి) చిత్రాలు గీసేవారిని విచిత్రకారులు అంటారు.

డి) మగువ కన్నీరు ఇంటికి అదృష్టం.

10) ఎ) గ్రంథ పఠనంతో విద్యార్థికి పరిపూర్ణ అజ్ఞానం వస్తుంది.

బి) సీత మొన్న బజారుకు వెళ్లి కూరగాయలు కొనుక్కొస్తుంది.

సి) రాజు పాఠం విన్నాడు కానీ అర్థం కాలేదు.

డి) వానలు లేక పంటలు పుష్కలంగా పండాయి.

**ఈ కింది వాటిలో (11–12) అక్షర దోషం లేని పదాన్ని గుర్తించండి.**

11) ఎ) సౌక్యం బి) ఖష్టం సి) సంరక్షన డి) సాన్నిధ్యం

12) ఎ) విధేయత బి) క్రమసిక్షణ

సి) శోమరితనం డి) మాత్రుప్రేమ

**ఈ కింది పదాలకు (13–15) వ్యతిరేక పదాలను గుర్తించండి.**

13) ఉచితం

ఎ) అచితం బి) అనుచితం సి) మితం డి) విదితం

14) పండితుడు

ఎ) సామాన్యుడు బి) విదుడు

సి) విద్వాంసుడు డి) పామరుడు

15) పురోగమనం

ఎ) ప్రగతి బి) అభివృద్ధి

సి) తిరోగమనం డి) వెనకడుగు

**ఈ కింది ప్రశ్నలు చదివి తగిన సమాధానాలను గుర్తించండి.**

16) 'హనుమంతుడి ముందు కుప్పిగంతులా' అంటే ఏమిటి?

ఎ) హనుమంతుడికి మొక్కుకొని గుంజిళ్లు తీయడం

బి) ఏమీ తెలియని వారికి అదేపనిగా చెప్పడం

సి) గంతులతో హాస్యం చేసి పెద్దవారిని మెప్పించడం

డి) బాగా తెలిసిన వారికే మళ్లీ చెప్పడానికి ప్రయత్నించడం

17) 'ఇంట్లో ఈగల మోత బయట.....'? సామెతను పూర్తి చేయండి.

ఎ) కుక్కల మోత బి) పల్లకీ మోత

సి) వాహనాల మోత డి) పిల్లల మోత

18) 'మూణ్ణాళ్ల ముచ్చట' అంటే ఏమిటి?

ఎ) సంపూర్ణ సంతోషం

బి) మూడు రోజుల పండగ

సి) తాత్కాలిక ఆనందం

డి) మూడు రోజుల ఆనందం

19) సాధ్యం కాని కోరికలను వ్యక్తం చేసే సందర్భంలో ఉపయోగించే జాతీయం ఏది?

ఎ) గాలిమేడలు బి) చిరకాల కోరికలు

సి) తీరని కోరికలు డి) భగీరథ ప్రయత్నం

20) 'పిల్లికి బిచ్చం పెట్టనివాడు' అంటే ఏమిటి?

ఎ) ఆహారం వృథా చేయనివాడు

బి) సొమ్ము పొదుపు చేసేవాడు

సి) పిసినారితనాన్ని ప్రదర్శించేవాడు

డి) అర్హులకు దానం చేసేవాడు

21) ఏ పనైనా నైపుణ్యంతో చేసే వ్యక్తిని ఇలా అంటారు?

ఎ) సిద్ధహస్తుడు బి) చతురుడు

సి) సంకటహారి డి) ఉపాయశీలి

22) చేసిన మేలును మరచిన వారిని ఏమంటారు?

ఎ) మోసగాడు బి) కృతజ్ఞుడు

సి) కురూపి డి) కృతఘ్నుడు

23) 'కన్ను' పదానికి నానార్థం కానిది ఏది?

ఎ) చక్షువు బి) నేత్రం సి) నాసికం డి) నయనం

24) 'అక్కాచెల్లెళ్లు ఏడుస్తారు. అయినా దగ్గరకు చేరలేరు' - ఈ పొడుపు కథకు సమాధానం ఏమిటి?

ఎ) చేతులు బి) కళ్లు

సి) కాళ్లు డి) రెండు ఊళ్లు

25) 'చేసిన పనంతా వృథా కావడాన్ని' ఈ జాతీయంతో చెప్పవచ్చు?

ఎ) వ్యర్థ ప్రయత్నం

బి) బూడిదలో పోసిన పన్నీరు

సి) బావిలో పోసిన పానకం

డి) నిప్పు మీద నీళ్లు పోయడం

**Read the following paragraph and fill in the blanks with the correct options given against the number of blanks (26-30).**

While I ....... **(26)** on the train last summer, I enjoyed ........**(27).** It was my very first journey to Hyderabad. ........... **(28)** I asked my father to let me visit ........**(29)** interesting places like Charminar, Golkonda Fort and Silpakalavedika etc. He agreed ......**(30)** my proposal and I thanked him.

**26)** A) am travelling B) travelled C) was travelling D) travel

**27)** A) me B) myself C) I D) mine

**28)** A) But B) Because C) Although D) So

**29)** A) some B) an C) a D) no

**30)** A) to B) with C) by D) for

**31)** Your friend greeted you 'How do you do?' How would you respond in return? How would you greet him?

A) Nice B) I am well

C) How do you do? D) Never mind

**Find the wrongly spelt word in the following questions (32-33).**

**32)** A) conveyed B) ultimatly

C) reformed D) segregation

**33)** A) gathared B) kilometres

C) moreover D) plight

**Choose the appropriate Word/Phrase to each of the following phrases (34-37).**

**34)** One who expects bad things to happen.

A) Optimist B) Pessimist

C) Arrogant D) Polyglot

**35)** One who expects good things to happen.

A) Optimist B) Pessimist

C) Arrogant D) Polyglot

**36)** One who behaves proudly.

A) Optimist B) Pessimist

C) Arrogant D) Polyglot

**37)** One who knows many languages

A) Optimist B) Pessimist

C) Arrogant D) Polyglot

**Choose the appropriate idioms and phrases to each of the following questions (38-40).**

**38)** Capital punishment

A) Object to B) Death Penalty

C) Release D) Balance

**39)** A white elephant

A) Elephants of Kerala

B) A burdensome possession

C) In disguise

D) A snobbish person

**40)** At the eleventh hour

A) in danger

B) very late

C) just in time

D) before time

***Directions (Qs. 41 - 50): Read the following passage carefully and answer the questions. Certain words/ phrases have been given in bold to help you locate them while answering some of the questions.***

There once lived an old man. He had three sons. One day the old man called his three sons and said. "My end is near, sons! I wish to give you certain things that I have kept for you." He then gave a rooster to his eldest son, an axe to the second and a cat to the youngest. "These things may seem **worthless** but everything depends on how sensibly you use them," said the old man.

In a few days, the old man died. His sons decided to make their fortune using the gifts they received from their father. So, the eldest son went

wandering about with his rooster. He crossed many cities and towns until he reached an island where people didn't know how to divide their time "Perhaps, this should be the **right** place to use my rooster, he thought. So he called out to the people and said. "Look! Here's an amazing creature. It has a ruby - red crown upon its head like a knight it crows four times during the night and when it crows for the last time the sun soon rises. But if it crows in broad daylight, then be careful there will **certainly** be a change in weather." The people of the island were amazed to see such a creature. "Is this creature up for sale?' they asked. "O yes! And the price is as many gold coins as a donkey can carry." he replied. "Oh that's just a small price for such a precious and useful creature who will help us in keeping track of time." they replied and willingly gave him the gold coins.

When the eldest son came home with his wealth, the other two were astonished. Now the second son went wandering about with his axe. He crossed many farms where labourers were carrying their own axes. At last, he chanced upon an island where people knew nothing about axes. So, he began displaying his axe and started narrating its uses. People were amazed to see such a tool and agreed to buy it for a horse laden with as much gold as it could carry.

Now it was the third son's turn to see what he could get of his cat. He went about wandering through many towns until he reached a place where mice had created a menace and no cat had ever been seen. "We are fed up of the mice. They are so many that they dance upon our tables and benches and gnaw whatever they catch hold of." they complained. The youngest son let his cat free for some time. She began her chase and soon cleared some houses. People were extremely happy to see this. They **begged** the King to buy the wonderful creature for their kingdom. The King readily agreed and bought it for a mule laden with gold. The youngest son happily returned home. Thus, the three sons made the best out of their father's gifts and lived in wealth and prosperity.

**41)** Which of the following characteristics of the father comes across distinctly through the story?

A) He was aggressive B) He was lonely

C) He rarely became angry D) He was wise

**42)** As mentioned in the story, people of the island bought the rooster because ........

1) They genuinely wished to help the eldest son in becoming a merchant

2) It would help them manage their time more effectively

3) They were amused by its features and wanted it as a pet

A) Only 2 B) Both 1 and 2

C) Only 1 D) Only 3

**43)** Which of the following correctly explains the meaning of the phrase, 'chanced upon' as used in the story?

A) Divided

B) Went with the flow

C) Waited for something

D) Came across

**44)** Which of the following is most nearly the **OPPOSITE** in meaning as the word **'CERTAINLY'** as used in the story?

A) Positively B) Cautiously

C) Probably D) Blindly

**45)** Which of the following is most nearly the **OPPOSITE** in meaning as the word **'RIGHT'** as used in the story?

A) Dishonest B) Unfitting

C) Bad luck D) True

**46)** Which of the following is most nearly the **SAME** in meaning as the word **'WORTHLESS'** as used in the story?

A) Barren B) Significant

C) Useless D) Abolished

**47)** Which of the following is most nearly the **SAME** in meaning as the word **'BEGGED'** as used in the story?

A) Pleaded with B) Sued

C) Donated D) Granted

**48)** Which of the following can be an appropriate title for the story?

A) Bring Out the Devil in You

B) The Rooster and its Crow

C) The Mantra to be Successful - Own a Cat or a Rooster

D) The Scheming Father

**49)** Which of the following statements is TRUE in the context of the story?

A) The King was reluctant to purchase the cat from the youngest son

B) All three brothers married the King's daughters in the end

C) The ailing father had secretly informed the eldest son about making money from his rooster

D) None of the given statements is true

**50)** As mentioned in the story, the father gave gifts to his sons because ........

A) He didn't want them to fight in his absence

B) They had demanded those gifts from him

C) Those were the only gifts he could afford at that time

D) He was trying to take revenge on them by giving gifts which were of no use

**51)** రామన్ మెగసెసె అవార్డును తిరస్కరించిన కె.కె. శైలజ ఏ రాష్ట్ర ఆరోగ్యశాఖకు మాజీ మంత్రి?

ఎ) కర్ణాటక బి) తమిళనాడు

సి) కేరళ డి) ఒడిశా

**52)** జీ-20 కూటమికి 2022, డిసెంబరు 1 నుంచి 2023 నవంబరు 30 వరకు ఏ దేశం అధ్యక్షత వహించనుంది?

ఎ) జపాన్ బి) కెనడా సి) భారత్ డి) అమెరికా

**53)** ఇటీవల టెన్నిస్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన సెరెనా విలియన్స్ ఏ దేశ క్రీడాకారిణి?

ఎ) ఈజిప్టు బి) కెన్యా సి) అమెరికా డి) నైజీరియా

**54)** రాజ్‌పథ్ పేరును ఏ విధంగా మార్చాలని కేంద్రం నిర్ణయించింది?

ఎ) గాంధీ మార్గ్ బి) మోదీ మార్గ్

సి) కర్తవ్య పథ్ డి) రాణి మార్గ్

**55)** స్వాతంత్ర్యం పొంది ఇటీవల 200 ఏళ్లు పూర్తి చేసుకున్న దేశం?

ఎ) బంగ్లాదేశ్ బి) నైజీరియా

సి) బ్రెజిల్ డి) చిలీ

**56)** పోస్టల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (పీఐఎన్ - పిన్) 2022 ఆగస్టు 15కి ఎన్ని సంవత్సరాలు పూర్తి చేసుకుంది?

ఎ) 100 బి) 75 సి) 50 డి) 60

**57)** ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికి భగత్‌సింగ్ పేరును పెట్టారు?

ఎ) ముంబయి బి) చండీగఢ్

సి) చెన్నై డి) దిల్లీ

**58)** ఇటీవల ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన జగదీప్ ధన్‌ఖడ్ ఏ రాష్ట్రానికి చెందినవారు?

ఎ) కేరళ బి) రాజస్థాన్

సి) మధ్యప్రదేశ్ డి) ఝార్ఖండ్

59) చబహార్ పోర్ట్ ఏ దేశంలో ఉంది?

ఎ) శ్రీలంక బి) మాల్దీవులు సి)ఇరాన్ డి) సింగపూర్

60) జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

ఎ) ఆగస్టు 8 బి) ఆగస్టు 9

సి) ఆగస్టు 7 డి) ఆగస్టు 3

61) 400 టీ 20 మ్యాచ్‌లు ఆడిన తొలి భారత క్రికెటర్‌గా ఎవరు ఘనత సాధించారు?

ఎ) విరాట్ కోహ్లీ బి) భువనేశ్వర్ కుమార్

సి) రవిచంద్రన్ అశ్విన్ డి) రోహిత్ శర్మ

62) 2022 అక్టోబరులో ఏ ప్రభుత్వ రంగ బ్యాంకు ఆరు రాష్ట్రాల్లో 'గ్రామ్ సేవా ప్రోగ్రామ్'ను ప్రారంభించింది?

ఎ) బ్యాంక్ ఆఫ్ బరోడా

బి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సి) పంజాబ్ నేషనల్ బ్యాంక్

డి) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

63) ఏ రాష్ట్రంలోని పుల్లంపర గ్రామం భారత తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత పంచాయతీగా అవతరించింది?

ఎ) తమిళనాడు బి) కేరళ సి) కర్ణాటక డి) గోవా

64) టీ20 ప్రపంచకప్ - 2024కు ఏ రెండు దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి?

ఎ) భారత్ - శ్రీలంక

బి) వెస్టిండీస్ - అమెరికా

సి) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్

డి) ఇంగ్లండ్ - స్కాట్లాండ్

65) పేదలకు ఉచితంగా బియ్యం/ ఆహార ధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పటి వరకు పొడిగించింది?

ఎ) 2022, డిసెంబరు 31 బి) 2023, జనవరి 31

సి) 2023, ఫిబ్రవరి 28 డి) 2023, మార్చి 31

66) ఐక్యరాజ్యసమితి (ఐరాస) ఏ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది?

ఎ) 2022 బి) 2023 సి) 2024 డి) 2025

67) ఎల్ఐసీ (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సంస్థకు 2022, సెప్టెంబరు 1 తో ఎన్నేళ్లు పూర్తయ్యాయి?

ఎ) 62 ఏళ్లు బి) 64 ఏళ్లు

సి) 66 ఏళ్లు డి) 68 ఏళ్లు

68) ఎంబీబీఎస్ కోర్సును హిందీలో అందిస్తున్న తొలి రాష్ట్రంగా ఏ రాష్ట్రం వార్తల్లో నిలిచింది?

ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్

సి) ఉత్తర్‌ప్రదేశ్ డి) గుజరాత్

69) భారత నూతన అటార్నీ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?

ఎ) ఆర్. నందకుమార్ బి) ఆర్. వెంకటరమణి

సి) నరేంద్ర కుమార్ డి) శేఖర్ కుమార్

70) భారత్ దేశీయంగా తయారుచేసిన విమానవాహక నౌక పేరు?

ఎ) సుశాంత్ బి) నిశాంత్

సి) విక్రాంత్ డి) గౌరవ్

71) జాతీయ ఆహారభద్రతా చట్టం అమల్లో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?

ఎ) ఉత్తర్‌ప్రదేశ్ బి) ఏపీ

సి) తెలంగాణ డి) ఒడిశా

72) దేశంలో మొదటిసారిగా ఏ రైల్వేస్టేషన్‌లో అగ్మెంటెడ్ రియాలిటీ ఎక్స్‌పీరియన్స్‌ను ప్రారంభించారు?

ఎ) ముంబయి బి) కోల్‌కతా

సి) జైపూర్ డి) చెన్నై

73) అమెరికా, భారత్, ఇజ్రాయెల్, యూఏఈ దేశాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కూటమి?

ఎ) K3M2 బి) I2U2

సి) C2D2 డి) R2N2

74) భారతదేశంలో మొదటి ప్రైవేట్ అంతరిక్ష నౌకల తయారీ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?

ఎ) చెన్నై బి) హైదరాబాద్

సి) ఢిల్లీ డి) బెంగళూరు

75) SCO శిఖరాగ్ర సదస్సు- 2022, సెప్టెంబరు 15-16 ల మధ్య ఏ దేశంలో జరిగింది?

ఎ) భారతదేశం బి) చైనా

సి) పాకిస్థాన్ డి) ఉజ్బెకిస్థాన్

76) 16 మహాజనపదాల్లో శక్తిమంతమైంది ఏది?

ఎ) కోసల బి) వత్స

సి) మగధ డి) శ్రావస్తి

77) 'హాతిగుంఫా శాసనాన్ని' వేయించింది ఎవరు?

ఎ) అలెగ్జాండర్ బి) ఖారవేలుడు

సి) అశోక డి) కాలాశోక

78) సైన్య సహకార ఒప్పందంలో చేరిన హైదరాబాద్ నిజాం దత్త మండలాలను ఆంగ్లేయులకు ఎప్పుడు ఇచ్చాడు?

ఎ) 1798 బి) 1799

సి) 1800 డి) 1802

79) కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

ఎ) భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి ఆంధ్రుడు పి.ఆనందచార్యులు.

బి) భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి మహిళ సరోజినీ నాయుడు.

సి) భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి విదేశీ మహిళ అనిబిసెంట్.

డి) 1885లో భారత జాతీయ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎ.ఒ.హ్యూమ్ పనిచేశారు.

80) రాజ్యాంగంలోని ఆర్టికల్ 79 ప్రకారం పార్లమెంటు అంటే?

ఎ) రాజ్యసభ, లోక్‌సభ, ప్రధానమంత్రి

బి) రాజ్యసభ, లోక్‌సభ, కేంద్ర మంత్రిమండలి

సి) రాజ్యసభ, లోక్‌సభ, అటార్నీ జనరల్

డి) రాజ్యసభ, లోక్‌సభ, రాష్ట్రపతి

81) నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీకి ఎవరు అధిపతిగా వ్యవహరిస్తారు?

ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర హోంమంత్రి

సి) భారత రాష్ట్రపతి డి) కేంద్ర పర్యావరణ మంత్రి

82) 'గరీబీ హఠావో' నినాదం ఏ ప్రణాళికలో ఇచ్చారు?

ఎ) మొదటి ప్రణాళిక బి) రెండో ప్రణాళిక

సి) మూడో ప్రణాళిక డి) అయిదో ప్రణాళిక

83) యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే పరికరం?

ఎ) హీటర్ బి) డైనమో

సి) ఫ్యాన్ డి) బల్బు

84) ఏ రక్త గ్రూపును విశ్వదాత అంటారు?

ఎ) $AB^+$ బి) $AB^-$ సి) $O^-$ డి) $B^+$

85) 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం దేశ బడ్జెట్ అంచనా?

ఎ) రూ. 39.45 లక్షల కోట్లు

బి) రూ. 49.45 లక్షల కోట్లు

సి) రూ. 29.45 లక్షల కోట్లు

డి) రూ. 59.45 లక్షల కోట్లు

86) భారతీయ కరెన్సీ నోట్ల మీద ముద్రించే సంతకం ఎవరిది?

ఎ) రిజర్వు బ్యాంకు గవర్నర్

బి) కేంద్ర ఆర్థికమంత్రి

సి) రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి

డి) రెవెన్యూ కార్యదర్శి

87) భారత సుగంధ ద్రవ్య పంటల పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

ఎ) కొజికోడ్ బి) కాలికట్

సి) తిరువనంతపురం డి) బెంగళూరు

88) క్యారెట్, బొప్పాయిలో ఉండే ఏ విటమిన్‌ను యాంటీ ఇన్‌ఫెక్టివ్ విటమిన్ అంటారు?

ఎ) విటమిన్ - ఇ  బి) విటమిన్ - ఎ

సి) విటమిన్ - డి  డి) విటమిన్ - కె

89) బౌద్ధుల పవిత్ర గ్రంథం?

ఎ) వినయ పీఠిక  బి) సుత్త పీఠిక

సి) అభిదమ్మ పీఠిక  డి) అన్నీ

90) 'నీవు నిర్బంధించిన వ్యక్తిని మొత్తం శరీరంతో సహా ప్రయాణ సమయాన్ని మినహాయించి 24 గంటల్లో నా ముందు హాజరు పరచు' అని ఉన్నత న్యాయ స్థానం జారీ చేసే రిట్ ఏది?

ఎ) మాండమస్  బి) హెబియస్ కార్పస్

సి) కోవారెంటో  డి) సెర్షియోరరి

91) సిర్రోసిస్ వ్యాధి వల్ల ఏ అవయవం ప్రభావితమవుతుంది?

ఎ) కాలేయం  బి) కన్ను

సి) మెదడు  డి) ఊపిరితిత్తులు

92) సమాచారాన్ని భద్రంగా ఉంచడానికి ఏ టెక్నాలజీని వినియోగిస్తున్నారు?

ఎ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

బి) బ్లాక్ చైన్ టెక్నాలజీ

సి) ఆగ్‌మెంటెడ్ రియాలిటీ

డి) ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్

93) భారతదేశంలో గాంధీజీ నిర్వహించిన తొలి ఉద్యమం?

ఎ) సహాయ నిరాకరణ

బి) రౌలత్ సత్యాగ్రహం

సి) చంపారణ్ ఉద్యమం

డి) ఖేడా సత్యాగ్రహం

94) అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గిరిజన స్వాతంత్ర్య పోరాట యోధుల గౌరవార్థం వారికి నివాళిగా భారత ప్రభుత్వం ఏ తేదీని జన్ జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించింది?

ఎ) నవంబరు 10  బి) నవంబరు 15

సి) నవంబరు 16  డి) నవంబరు 20

95) వజ్రం మెరవడానికి కారణమయ్యే ప్రక్రియ?

ఎ) కాంతి శోషణం

బి) కాంతి పరావర్తనం

సి) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం

డి) కాంతి విక్షేపణం

96) వాస్కోడిగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని ఎప్పుడు కనుక్కున్నారు?

ఎ) 1492  బి) 1493  సి) 1498  డి) 1497

97) తపతి నది ఏ పర్వతాలను/కొండలను వేరుచేస్తుంది?

ఎ) వింధ్య - సాత్పూర

బి) సాత్పూర - అజంతా

సి) అజంతా - సహ్యాద్రి

డి) ఆరావళి - వింధ్య

98) NOTA అంటే?

ఎ) Nothing of the above

బి) Near of the above

సి) None of the above

డి) Net of the above

99) భారతదేశంతో సుదీర్ఘమైన సరిహద్దు ఉన్న దేశం ఏది?

ఎ) చైనా  బి) పాకిస్థాన్

సి) బంగ్లాదేశ్  డి) నేపాల్

100) భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు కారణమైన విషవాయువు?



ఎ) పొటాషియం సయనైడ్



బి) మెర్క్యూరీ సయనేట్

సి) కాల్షియం సయనేట్

డి) మిథైల్ ఐసో సయనేట్

101) కిందివాటిలో మనుషులు, కళాకారులు, సెల్‌ఫోన్‌ల మధ్య సంబంధాన్ని సూచించే సరైన పటం?

ఎ) 
బి) 

సి) 
డి) 

102) 30 మంది ఉన్న ఒక తరగతిలో లత స్థానం కింది నుంచి 24 అయితే పై నుంచి ఆమె స్థానం ఎంత?

ఎ) 6 బి) 7 సి) 8 డి) 5

103) ఒక పరిభాషలో rnp dxy cda అంటే 'the old man', ady rnp ncd అంటే 'old is gold', nqm gld ady అంటే 'gold and silver'. అయితే gold ను సూచించే పదం ఏది?

ఎ) ady బి)gld సి)nqm డి) ncd

104) రవి, రామును పరిచయం చేస్తూ 'అతడు నా తండ్రికి తండ్రి యొక్క మనుమరాలి భర్త' అని చెప్పాడు. అయితే రాము రవికి ఏమవుతాడు?


ఎ) అల్లుడు బి) బావ లేదా బావమరిది

సి) సోదరుడు డి) కుమారుడు

105) ఒకవేళ '−' అంటే '÷', '+' అంటే '×', '×' అంటే '−', '÷' అంటే '+'. అయితే $100 - 5 \times 3 + 6 \div 2$ అనేది దేనికి సమానం అవుతుంది?

ఎ)88 బి) 60 సి) 9 డి) 4

**సూచన (106 – 108): ఒక వ్యక్తి నెలసరి వేతనం రూ. 50,000. అతడు వేతనాన్ని కింది విధంగా ఖర్చు చేస్తు న్నాడు.**




106) ఆ వ్యక్తి తన నెలసరి జీతంలో ఇంధనానికి ఎంత ఖర్చు చేస్తున్నాడు?

ఎ) రూ.15000 బి) రూ.2500
సి) రూ.3500 డి) రూ.4500

107) అతడు సంవత్సరానికి వస్త్రాలపై చేసే ఖర్చు?

ఎ) రూ.10,000 బి) రూ.5000
సి) రూ.50,000 డి) రూ.60,000

108) అతడు పొదుపు చేసే కోణం ఎంత?

ఎ) 36° బి) 54° సి) 26° డి) 15°

109) ఇచ్చిన నాలుగు సంఖ్యల జతల్లో మూడు ఒకే విధంగా ఉన్నాయి. ఒకటి మాత్రం భిన్నంగా ఉంది. మిగిలిన వాటికి భిన్నంగా ఉన్న సంఖ్య జతను గుర్తించండి.

ఎ) 2, 11 బి) 7, 19 సి) 23, 37 డి) 74, 83

110) ఒక సరికాని గడియారం ఉదయం 6 గంటలకు 7 నిమిషాలు ఆలస్యంగా తిరుగుతుంది. అదే రోజు ఆ గడియారం సాయంత్రం 6 గంటలకు 5 నిమిషాలు ముందుగా తిరుగుతుంది. అయితే అది ఎప్పుడు సరైన సమయాన్ని చూపుతుంది?

ఎ) 12 గంటలు బి) 2 గంటలు
సి) 1 గంట డి) 1 గం. 30 ని.

111) కిందివాటిలో లీపు సంవత్సరం ఏది?

ఎ) క్రీ.శ. 1800 బి) క్రీ.శ. 1000
సి) క్రీ.శ. 600 డి) క్రీ.శ. 2000

112) ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గడియారంలోని గంటల, నిమిషాల ముల్లులు ఎన్నిసార్లు కలుసుకుంటాయి?


ఎ) 7 బి) 10 సి) 9 డి) 11

113) కింది అంకెల వరుసలో ఎన్ని 5లు వాటికి ముందు వెంటనే 7ను, వాటికి తర్వాత వెంటనే 6ను కలిగి ఉన్నాయి?

7559457645987567643256 78

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

114) కింది చిత్రంలో ప్రశ్న గుర్తు స్థానంలో వచ్చే సంఖ్యను గుర్తించండి.




ఎ) 127 బి) 142 సి) 158 డి) 198

115) ఒక వరుసలో 10 స్తంభాలు ఒక్కోటి 3 మీటర్ల దూరంలో ఉన్నాయి. అయితే మొదటి, చివరి స్తంభాల మధ్య దూరం ఎంత?

ఎ)30 మీటర్లు బి) 27 మీటర్లు
సి) 33 మీటర్లు డి) 29 మీటర్లు

**సూచనలు (116 – 120):** కింది ప్రశ్నలకు ఇచ్చిన ప్రత్యామ్నాయాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించండి.

116) మీ విజయానికి కారణం ఏమిటంటే?

ఎ) మీరు మాత్రమే

బి) సాయపడిన ప్రతి ఒక్కరూ

సి) తల్లిదండ్రులు

డి) ఏదీ కాదు

117) ఒక షాపులోని క్యాష్ కౌంటర్ నుంచి డబ్బు దొంగతనం చేసి దొంగ పారిపోతున్నాడు. అది మీరు చూశారు. అప్పుడు ఏం చేస్తారు?

ఎ) దొంగను పట్టుకోమని పక్కవారికి చెబుతారు.

బి) అలాంటివి రోజూ జరిగేవే. పైగా దొంగను పట్టుకోవడం మీ బాధ్యత కాదు కాబట్టి మీ పని మీద మీరు వెళ్లిపోతారు.

సి) పోలీసులకు ఫోన్ చేసి దొంగతనం గురించి చెబుతారు.

డి) ఏదీ కాదు

118) మీరు లావెక్కారని మీ స్నేహితులు తరచూ కామెంట్ చేస్తుంటే మీరు ఏం చేస్తారు?

ఎ) పట్టించుకోరు. వారిని ఏమీ అనరు.

బి) తిండి తగ్గిస్తారు.

సి) వ్యాయామం చేయడం, ఆరోగ్యకరంగా తినడం మొదలుపెడతారు.

డి) ఏదీ కాదు

119) ఆఫీసులో పని ఎక్కువై ఉండిపోయారు. మెషీన్ నుంచి మీ సీటు దగ్గరకే కాఫీ తెచ్చుకొని తాగారు. తర్వాత ఆ కప్పును ఏం చేస్తారు?

ఎ) టేబుల్ కింద ఉన్న డస్ట్‌బిన్‌లో పడేస్తారు.

బి) ముందు పని ముఖ్యం కాబట్టి అది పూర్తయ్యే వరకు టేబుల్ మీద ఉంచి తర్వాత డస్ట్‌బిన్‌లో పడేస్తారు.

సి) కప్పు తీయడం ఆఫీస్ బాయ్ డ్యూటీ కాబట్టి టేబుల్‌పైనే వదిలేస్తారు.

డి) ఏదీ కాదు

120) ఆఫీసులో ముఖ్యమైన పని ఉంది. కానీ మీరు లీవ్ పెట్టాలి. అప్పుడు ఏం చేస్తారు?

ఎ) లీవ్ నుంచి వచ్చిన తర్వాత చేద్దాం అనుకుంటారు.

బి) ఆ పనిని లీవ్ పెట్టడానికి ముందే పూర్తి చేస్తారు.

సి) తోటి ఉద్యోగులు ఉన్నారు కదా, వాళ్లు చేసుకుంటారని వదిలేస్తారు.

డి) ఏదీ కాదు

★ ★ ★

CODE: xxxxxxxxxxxx

ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

సమయం: గంట | పేపరు- 2 తెలుగు రచన | మార్కులు: 30

**కింద ఇచ్చిన రెండు ప్రశ్నల్లో ఒక దానికి సమాధానం రాయండి.**

1 తెలుగు వారి సంస్కృతీ సంప్రదాయాలను పేర్కొని అందులో అంతర్లీనంగా ఉన్న ఆరోగ్య సూత్రాలను కొన్నింటిని వివరిస్తూ, చదివించే రీతిలో నాలుగు పేజీలకు మించకుండా ఒక వ్యాసం రాయండి.

2. ఇటీవల మీరు వీక్షించిన ఒక క్రీడా పోటీ, చూసిన సినిమా, సందర్శించిన పర్యాటక ప్రదేశం గురించి సవివరంగా మీ చెల్లికి లేఖ రాయండి.

✦✦✦

CODE: XXXXXXXXXXXX

# ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

| | | |
|---|---|---|
| సమయం: గంట | **పేపరు- 3**<br>**వర్తమాన వ్యవహారాలు** | మార్కులు: 30 |

**ఈ కింది మూడు ప్రశ్నల్లో ఒక దానికి సమాధానం రాయండి.**

1. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు ఎలా ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు? పార్టీల విజయావకాశాలను వివరించండి.

2. 'ఉచిత పథకాలు ప్రజలకు దీర్ఘకాలంలో లాభం కంటే నష్టమే ఎక్కువ చేస్తాయనే' వ్యాఖ్యల్లోని నిజానిజాలను చర్చించండి.

3. ప్రతిపక్షాలను అణగదొక్కడానికే కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను వినియోగిస్తుందనే వాదనలతో మీరు ఏకీభవిస్తారా? విభేదిస్తారా?

✦✦✦

CODE: xxxxxxxxxxxx

# ఈనాడు జర్నలిజం స్కూలు

రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్ - 501 512

సమయం: గంట

## పేపరు- 4
## అనువాదం

మార్కులు: 40

**కింద ఇచ్చిన ఆంగ్ల వార్తల్లో ఏవైనా రెండిటిని ఈనాడు పత్రికలో ప్రచురణకు అనుగుణంగా అనువదించండి.**

**2x 20 = 40**

**What Aaftab Poonawala's New Girlfriend, In Shock, Told Police**

The woman whom Aaftab Poonawala dated after murdering his live-in partner Shraddha Walkar was in shock after learning about his horrific act. She said she had no clue human body parts were kept inside his flat when she visited there twice after the murder. She also informed Aaftab had gifted her a fancy artificial ring on October 12. The ring belonged to Shraddha, according to sources. It was recovered from Aaftab's new girlfriend and her statement has been recorded by the cops. She is a psychiatrist by profession, according to reports. In her statement to the police, she said she visited Aaftab's flat twice in October but she had no inkling of the murder or about the presence of body parts in the house. Aaftab never looked scared and often used to tell her about his Mumbai home, she said. The woman had met Aaftab on a dating app. Aaftab was in contact with about 15 to 20 girls through different dating sites, according to the police.

**Hyderabad: Man arrested for exploiting woman**

A 20-year old private worker lodged a complaint with the Rajendranagar police alleging that she was raped and sexually exploited by her former colleague with a false promise to marry her. Based on the complaint, police registered a case of rape under Section 376 of the IPC and the SC&ST (POA) Act. The 23-year old man has been arrested. The accused who works as a web designer had befriended the victim saying that he was in love with her. According to the victim, few months ago, the accused took her to his room in Sun City area of Rajendranagar and forcibly had sex with her against her wishes. Subsequently, by promising to marry the victim, he continued to exploit her, Rajendranagar police said. When the accused started to avoid the victim, the latter raised the

issue of marriage and confronted him. However, when the accused moved out from the house, she lodged a police complaint.

## Kharge hits at Modi govt for stopping scholarships for minority students

Congress president Mallikarjun Kharge on Wednesday asked the Modi government what will it gain by "snatching away" the money from poor students, a day after it stopped scholarships for minority students of classes 1 to 8. On Tuesday, the government limited its pre-matric scholarship scheme meant for minority communities to students of classes 9 and 10, stating that the Right to Education Act covers compulsory education up to class 8 for all students. Earlier, the pre-matric scholarship used to cover education for grades 1 to 8 as well as for students belonging to minority communities. SC and ST students are covered from classes 9 and 10 only on a full-time basis under the pre-matric scholarship scheme.